# తౌహీద్ –రెండవ స్థాయి – అభ్యాసాలు

## ( منهج التوحيد - المستوى الثاني تمارين)

[ తెలుగు – Telugu – التلغو ]

المكتب التعاوني للدعوة والإرشاد وتوعية الجاليات بالربوة – قسم التعليم


**అనువాదం :** ముహమ్మద్ కరీముల్లాహ్

**పునర్విమర్శ :** షేఖ్ నజీర్ అహ్మద్



2009 - 1430

islamhouse.com

# ( منهج التوحيد - المستوى الثاني تمارين )

« باللغة التلغو »

المكتب التعاوني للدعوة والإرشاد وتوعية الجاليات بالربوة – قسم التعليم

ترجمة: محمد كريم الله

مراجعة: شيخ نزير أحمد

2009 - 1430

islamhouse.com

بسم الله الرحمن الرحيم

# ఇస్లామీయ విశ్వాసపు మూలస్థంభాలు

**విశ్వాసపు మూలస్థంభాలు అంటే అర్కాన్ అల్ ఈమాన్:**

1) అల్లాహ్ పై విశ్వాసం

2) అల్లాహ్ యొక్క దూతలపై (దైవదూతలపై) విశ్వాసం

3) అల్లాహ్ చే అవతరింపజేయబడిన దివ్యగ్రంధాలపై విశ్వాసం

4) అల్లాహ్ చేత ఎంచుకోబడిన సందేశహరులపై విశ్వాసం

5) అంతిమదినం పై విశ్వాసం

6) అల్ ఖదర్ పై (పూర్వనిర్దిష్టం లేక విధి అంటే మంచి లేక చెడు "అల్లాహ్" ఆజ్ఞానుసారంగానే జరుగుతాయని) విశ్వాసం

## మొదటి మూలస్థంభం – వివరణ

**అల్లాహ్ పై విశ్వాసం – దీనిలో నాలుగు విషయాలు ఉన్నాయి.**

1) అల్లాహ్ యొక్క ఉనికి పై విశ్వాసం: మానవ నైజం, స్వభావం, మెదడు, షరిఅహ్ (ఇస్లామీయ ధర్మశాసనం) మరియు లౌకికత్వం మొదలైన వాటి ద్వారా ఋజువు అగును.

2) అల్లాహ్ యొక్క సార్వభౌమత్వం (రుబూబియ్యహ్) పై విశ్వాసం

3) అల్లాహ్ యొక్క ఆరాధ్యత (ఉలూహియ్యహ్) పై విశ్వాసం

4) అల్లాహ్ యొక్క దివ్యనామాల మరియు గుణగణాల (అస్మావసిఫ్ఫాత్) పై విశ్వాసం

**మొదటి మూలస్థంభం యొక్క ప్రత్యేక ప్రయోజనాలు:**

1) అల్లాహ్ ఏకత్వపు పరిపూర్ణతపై పూర్తి నమ్మకం వలన మనశ్శాంతి కలుగును.

2) అల్లాహ్ పై సంపూర్ణమైన ప్రేమ, భక్తి, భయం కలుగును.

3) అల్లాహ్ ను సంపూర్ణంగా ఆరాధించాలనే దృఢసంకల్పం కలుగును.

4) ఇహపరలోకాలలో సాఫల్యం (సంతోషం మరియు సుఖశాంతులు) పొందవచ్చును

بسم الله الرحمن الرحيم

# ఇస్లామీయ విశ్వాసపు మూలస్థంభాలు

# రెండవ మూలస్థంభం – వివరణ

**దైవదూతల పై విశ్వాసం:** అల్లాహ్ దైవదూతలను కాంతితో సృష్టించాడని మరియు వారికి కొన్ని ప్రత్యేక కార్యములు(పనులు) అప్పజెప్పాడని గాఢంగా విశ్వసించటం.

## దీనిలో నాలుగు విషయాలు ఉన్నాయి.

1) దైవదూతల ఉనికి పై విశ్వాసం.
2) దైవదూతల పేర్లపై విశ్వాసం.
3) దైవదూతల గుణవిశేషాలపై విశ్వాసం
4) దైవదూతల యొక్క విధుల పై విశ్వాసం

## రెండవ మూలస్థంభం యొక్క ప్రత్యేక ప్రయోజనాలు:

1) అల్లాహ్ యొక్క మహోన్నత తత్వంపై దృఢమైన విశ్వాసం కలుగును.
2) ప్రజల బాగోగులు పట్టించుకుంటున్న అల్లాహ్ కు కృతజ్ఞతలు తెలిపేటట్లు చేయును.
3) అల్లాహ్ యొక్క ఆజ్ఞలు శిరసావహిస్తున్న ఆ దైవదూతల పై ప్రేమ కలుగును.

# జిన్నాతులు

- వాటి ప్రపంచం అదృశ్యమైనది.
- అవి అగ్నితో సృష్టింపబడినవి.
- మానవులపై జిన్నాతులు చేసే కొన్ని దౌర్జన్యాలు
  1) రహస్యంగా మానవ హృదయాలను ప్రేరేపించగలిగే వాటి శక్తితో, మానవులను వశపరచుకోవటానికి ప్రయత్నించటం.
  2) మానవులలో కొందరిని భయపెట్టి, వశపరచుకోవటానికి ప్రయత్నించటం.
  3) మానవులను శారీరకంగా బాధపెట్టి (కొట్టి) మూర్ఛపోయేలా క్రింద పడవేస్తాయి. మానవుడు **మూర్ఛపోవటానికి** గల రెండు కారణాలలో – ఒకటి జిన్నాతుల వలనైతే, రెండవది శారీరక అనారోగ్యం వలన.

بسم الله الرحمن الرحيم

# ఇస్లామీయ విశ్వాసపు మూలస్థంభాలు

## మూడవ మూలస్థంభం – వివరణ

### దివ్యగ్రంథాల పై విశ్వాసం: అంటే క్రింది వాటిపై దృఢమైన విశ్వాసం –

1) అల్లాహ్ తన సందేశహరులలో మరియు ప్రవక్తలలో కొందరిపై దివ్యగ్రంథాలు అవతరింపజేసెను. దైవగ్రంథాల్నీ అల్లాహ్ యే అవతరింపజేసెనని నమ్మటం.
2) ఖుర్ఆన్ మరియు హదీథుల ద్వారా తెలియజేయబడిన దివ్యగ్రంథాపై విశ్వాసం. అయితే పూర్వపు గ్రంథాలన్నింటినీ దివ్యఖుర్ఆన్ రద్దు చేసినది.
3) ఖుర్ఆన్ కు అల్లాహ్ కొన్ని ప్రత్యేకతలను ప్రసాదించెను.రద్దు చేయబడిన దివ్యగ్రంథాలలోని కొన్ని ఆజ్ఞలను, విషయాలను అల్లాహ్ ఖుర్ఆన్ లో యథాతథంగా మరల తెలిపెను. వాటిని మనస్ఫూర్తిగా విశ్వసించవలెను.
4) వాస్తవానికి దివ్యఖుర్ఆన్ అల్లాహ్ యొక్క పలుకులు.

### దీనిలో నాలుగు విషయాలు ఉన్నాయి:

1) దివ్యగ్రంథాలు నిజంగా అల్లాహ్ నుండి క్రిందకు అవతరించెననే విశ్వాసం.
2) మనకు తెలుపబడిన వాటి పేర్లపై విశ్వాసం.
3) మనకు తెలిసిన కొన్ని సత్యమైన విషయాలు వాటిలో ఉన్నాయనే విశ్వాసం.
4) రద్దుచేయబడని అన్ని దైవాదేశాలను పూర్తి చేయటం.

### దీని యొక్క ప్రత్యేక ప్రయోజనాలు:

1) అల్లాహ్ తన దాసుల బాగోగులు పట్టించుకుంటాడనే సత్యాన్ని గ్రహించటం.
2) తన యొక్క ధర్మశాసనాలలో అంటే షరిఅహ్ లలో అల్లాహ్ చూపిన అత్యున్నతమైన వివేకాన్ని గ్రహించే అవకాశం.
3) ఆ దివ్యమార్గదర్శకత్వాలకు బదులుగా కృతజ్ఞతలతో అల్లాహ్ ను కీర్తించే అవకాశం.

بسم الله الرحمن الرحيم

# ఇస్లామీయ విశ్వాసపు మూలస్థంభాలు

## నాలుగవ మూలస్థంభం – వివరణ

**దైవసందేశహరుల (రసూల్ ల) పై విశ్వాసం: అంటే క్రింది వాటిపై సరైన విశ్వాసం ఉంచటం.**

1) ప్రతి జాతి కోసం అల్లాహ్ తన సందేశహరుడిని (రసూల్) పంపినాడు.
2) వారి ద్వారా కేవలం తననే ఆరాధించమనే, ఇతరులనెవ్వరినీ తనకు భాగస్వాములుగా చేయవద్దనే, ఇతర ఆరాధ్యులన్నింటినీ పూర్తిగా తిరస్కరించమనే సందేశాన్ని పంపాడు

**కొన్ని మంచి విషయాలు:**

- సందేశహరుడు (రసూల్) – ధర్మశాసనం ప్రసాదింపబడి, దానిని ప్రజలలో ప్రకటించమని అల్లాహ్ చే ఆజ్ఞాపింపబడిన పుణ్యపురుషుడు.
- మొట్టమొదటి సందేశహరుడు (రసూల్) నూహ్ అలైహిస్సలాం మరియు చిట్టచివరి సందేశహరుడు (రసూల్) ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం
- సందేశహరులు (రసూల్) కూడా మానవులే. వారికి దివ్యమైన లక్షణాలేవి లేవు.

సందేశహరులు (రసూల్) కూడా అనారోగ్యానికి పాలైనారు. మరణానికి గురైనారు. వారికి కూడా అన్నపానీయాల అవసరం ఉండినది.

**దీనిలో నాలుగు విషయాలు ఉన్నాయి:**

1) వారి సందేశాలు అల్లాహ్ నుండి అవతరింపజేయబడినవి, సత్యమైనవి అని విశ్వసించటం.
2) మనకు తెలుపబడిన సందేశహరుల పేర్లను విశ్వసించటం. మిగిలిన వారి పేర్లు మనకు తెలియకపోయినా, వారందరినీ ఉమ్మడిగా విశ్వసించటం.
3) వారి గురించి ఖుర్ఆన్ మరియు హదీథులలో తెలిపిన విషయాలను విశ్వసించటం.
4) ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఉపదేశించిన ఆరాధనలను మనస్ఫూర్తిగా ఆచరించటం.

**నాలుగవ మూలస్థంభం యొక్క ప్రత్యేక ప్రయోజనాలు:**

1) అల్లాహ్ తన దాసుల పై దయ చూపుతాడనే మరియు వారి బాగోగులు పట్టించుకుంటాడనే వాస్తవం తెలుసుకునే అవకాశం.
2) అల్లాహ్ యొక్క కారుణ్యానికి ప్రతిగా ఆయనకు కృతజ్ఞతలు తెలుపుకునే అవకాశం.
3) అల్లాహ్ యొక్క సందేశహరులందరి పై భయభక్తి చూపి, వారిని ప్రేమించే అవకాశం.

بسم الله الرحمن الرحيم

# ఇస్లామీయ విశ్వాసపు మూలస్థంభాలు

## ఐదవ మూలస్థంభం – వివరణ

**అంతిమదినం పై విశ్వాసం:** అంటే ఆ దినం గురించి అల్లాహ్ తన దివ్యగ్రంథంలో ప్రకటించిన వాటిన్నంటిపై మరియు అల్లాహ్ యొక్క అంతిమ సందేశహరుడైన ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం మనకు ఉపదేశించిన వాటన్నింటి పై దృఢమైన విశ్వాసం ఉంచటం.

**దీనిలో మూడు విషయాలు ఉన్నాయి:**

1) పునరుత్థాన దినాన్ని అంటే ప్రతి ప్రాణి మరల తిరిగి లేపబడే దినాన్ని విశ్వసించటం
2) మన పాపపుణ్యాల లెక్క తీసుకోబడునని మరియు న్యాయమైన తీర్పుతో వాటికి తగిన ప్రతిఫలం లభించునని విశ్వసించటం.
3) స్వర్గనరకాలను విశ్వసించటం

**ఐదవ మూలస్థంభం యొక్క ప్రత్యేక ప్రయోజనాలు:**

1) అల్లాహ్ వైపు సంపూర్ణ విధేయత చూపేటట్లు ప్రోత్సహించును.
2) అల్లాహ్ కు అవిధేయత చూపటాన్ని అసహ్యించుకునేటట్లు చేయును.
3) ఈ ప్రపంచంలో విశ్వాసికి లభించనివి, అక్కడ ప్రత్యేకంగా అతనికి ప్రసాదింపబడును.

**పునరుత్థానం మూడు విషయాల ద్వారా ఋజువు చేయబడును.**

1) దివ్యమైన ధర్మశాసనం, షరిఅహ్ (డివైన్ లెజిస్లేషన్)
2) వివేకం, లౌకిక జ్ఞానం (కామన్ సెన్సు)
3) మానవ మేధస్సు, ఆలోచనా శక్తి (రీజనింగ్)

بسم الله الرحمن الرحيم

# ఇస్లామీయ విశ్వాసపు మూలస్థంభాలు

## అరవ మూలస్థంభం – అల్ ఖదర్ (విధివ్రాత) - వివరణ

**అల్ ఖదర్ పై విశ్వాసం:** అంటే మన జీవితంలో జరగబోయే సంఘటనల గురించి, మంచి - చెడుల గురించి, మన అదృష్టదురదృష్టాల గురించి అల్లాహ్ ముందే నిర్ణయించాడని విశ్వాసం ఉంచటం.

**దీనిలో నాలుగు దశలు లేక విషయాలు ఉన్నాయి:**

1) **జ్ఞానం.**
2) **విధివ్రాత**
3) **సంకల్పం**
4) **సృష్టి**

**అల్ ఖదర్ ను తప్పుగా అర్థం చేసుకోవటం కారణంగా దారి తప్పిన సమూహాలు –**

1) **అల్ జాబ్రియహ్ –** "మనిషి పూర్తిగా నిస్సహాయుడు. అతను చేసే ఏ పనిలోనూ అతని సంకల్పం, అతని శక్తి సామర్థ్యాల ప్రమేయం ఏమీలేదు." అతని స్థితి గాలిలో తేలియాడుతున్న పక్షిఈక వంటిది.
2) **అల్ ఖాదరియా –** "మనిషి పూర్తిగా స్వతంత్రుడు. అతను తన సంకల్పం, శక్రిసామర్థ్యాలకు లోబడి, ఏమైనా చేయగలడు. ఇందులో అల్లాహు తఆలా యొక్క ప్రమేయంగాని, ఆయన ఇష్టాయిష్టాలు గానీ లేవు." దాసుడు అల్లాహ్ యొక్క ఇష్టాయిష్టాలపై అస్సలు ఆధారపడిలేడు.